# అంతస్తులు

ఆదూరి
వెంకటసీతారామమూర్తి

భూమికి ముప్పయి అడుగుల ఎత్తున మూడో అంతస్తు పరంజామీద నిలబడి తాడును లాగుతున్నారు ముత్యాలు. అతిగాడికి కొత్త ఎత్తులో అడ్డంగా కట్టబడి పరుగుదురాటకు ఒరుసుకుంటూ కొమ్మ బమీంద ప్రాకే కొండచిలువలా తాడు జారుతోంది. ఆ తాడు రెండో కొసకు కట్టబడిన మద్దికర్ర బల్ల పైన తవ్వవంతమౌతున్న సబ్బతలా మీది మీదికి లేస్తోంది.

"ఏటలా నింపాదిగా లాగుతున్నావ్ కను కేస్తున్నావా యేట్రా ?"

రెండో అంతస్తులో రాటలు బిగ్గొడుతున్న పుష్పాలికేక ముత్యాలికేకాక, అక్కడ పని చేస్తున్న పనిమందిమేస్త్రిల్లకీ, మూడో అంతస్తు డెకింగ్‌మీద పేడరాసి షాపుచేసే ఆడకూలీలకీ క్రింద కట్టడానికి కొత్త దూరంలో నేలమీద యూజీ చైర్లో కాళ్ళు బారజాపుకుని కూర్చున్న బంగార్రాజుగారికీ విన్పించింది.

న్నారు. పప్పులూ, పళ్ళూ కనబడకుండా.

ముత్యాలికి కడుపులో మంట బయల్దేరింది. కడుపులో ఆకలేదు. వాంతిరాని అంటువంటి రోగస్థితిలో వున్నాడు.

రాటుదేలిపోయిన అరచేతులుకూడా తాడు రాపిడికి ఒరుసుకుని మండుతున్నాయి.

బంగార్రాజుగారు రాజేసిన మంటకు మేస్త్రీల్ల వలుగురూ తలోపుల్లా వేస్తున్నారు.

"పిక్క మాంసం తగలడా" మనసులోనే దీవించేడు ముత్యాలు.

ఆకాశం వంకచూశాడు. నీలంగా ఏకాలంగా కాంతిగా కప్పింపింది. ఎన్ని మబ్బులడ్డినా దాగని వెలుగుతో సూర్యుడున్నాడు

ఆరడుగుల పొడవున్న మద్దికర్ర బల్లని మూడో అంతస్తువరకూ లాగి, కూలీలకోసం ఏర్పాటు చేసిన కర్రమెట్లమీద ఖాళీజాగాలో మరో కూలీ సాయంతో జాగ్రత్తగా పెట్టి

'ఒకే భూమిలోంచి వచ్చిన యిసుక రెండుగా పేరౌతున్నట్లే యీ భూమ్మీద పుట్టిన మనుషులూ విభజింపబడటంలేదు గద.' అనుకుని అనుమాన పడ్డాడు.

బంగార్రాజుగారు సన్నని యిసుకలా అవతలికి దూసుకుపోయేరు. తనలాంటి వసికి మాలిపోత యివతలే మిగిలిపోతున్నారు.

"తమ బతుకులెప్పుడూ ఒకేలాగున్నాయి కట్టూర్పేరు ముత్యాలు. పందోడిపాలెంలో తాతా, తండ్రీ తమకు వారసత్వంగా సంక్రమించిన బారిక పనినే నమ్ముకుని బతికేరు. వాళ్ళావూరి కరణం మున్సబు ప్రెసిడెంట్ల పొలాలు చూడ్డమేగాని తలెత్తి కళ్ళలోకి సూటిగాచూసి ఎరుగరు. మాటల్లో నమ్మకం. పూహల్లో విజాయితీ, చేతుల్లో బానిసత్వం-గంజినీళ్ళు పుచ్చుకేసుకుండు కైనా చాలని జీతంతో జీవితాల్ని వెళ్ళమార్చుకున్నారు.

అయితే అయ్యకు మాత్రం వుండేది తన కొడుకు తనలాగే వుండకూడదూ అని.

ముత్యాలి ఆలోచనలు రెండేళ్ళ వెనక్కు వెళ్ళాయి.

"ఈ పల్లెటూళ్ళోయే ముంటిరా మనలాటోళ్ళకి. యీ బారికపని బానిస పనిరా కరణం మున్సబుల యింటిచాకిరీ చేసిచేసి ప్రెసిడెంటు చేత చీవాట్లుతింటూ చాలీ చాలని జీతంరాళ్ళతో ఛ-ఎందుకొచ్చిన బతుకురాయిది - పట్నంలో బతుక్కో. రిక్షా బండైనా తీసుకు తోలుకో గాని యీ బారిక పని మాత్రం ఒద్దురా. నామాటిను" అని బతిమాలేడు అయ్య తను పట్నం వెళ్ళ

**బంగార్రాజుగారు ప్రభుత్వం తరపున బీదలకు చౌకగా యిళ్ళు కట్టించి యిచ్చే కంట్రాక్టరు. రోజురోజుకీ పెరిగిపోతున్న ఆ వూరి జనాభాకీ, అక్కడి మురికిపేటల్లో నివశించే జనానికీ తల దాచుకునేందుకో గూడు యేర్పరిచే ప్రయత్నాన్ని పట్టణ అభివృద్ధి సంస్థ చేపట్టింది.**

ఆ మాట ప్రభావంతో బంగార్రాజు చూసిన చూపుకు ఆలోచనలను అవతలకు నెట్టి నిటారుగా నిలబడ్డాడు ముత్యాలు. బార పెర్గిచేసి తాడును బలంగా లాగడం మొదలుపెట్టేడు.

"ఆడికి రోజూ రాత్రిళ్ళు పెళ్ళాం కలలో కొస్తోందిరా. ఇయ్యాళ పట్టపగలే ఒచ్చిందేమో పరాగ్గున్నాడు" బంగార్రాజుగారి గొంతు ఫేక్టరీ సైరన్‌లా ధ్వనించింది.

ఆడకూలీలు కిసుక్కున నవ్వి, ముత్యాలి వంకో మారుచూసి మూతులు మూసేసుకు

యింకోపనిలో జొరబడ్డాడు.

శరీరం పని చేస్తోంది.

మనసు మథనపడుతోంది.


ఇసక జల్లించి జల్లెడను ఏటవాలుగా పెట్టి పారసాయంతో యిసకను జల్లిస్తూంటే ముత్యాలి కళ్ళముందు ఏదో నగ్నసత్యం సాక్షాత్కరించింది.

సన్నని యిసుకంతా జల్లెడ చట్రానికవతలికి పోగవుతూంటే చిన్న చిన్న రాళ్ళూ పుల్లలూ చెత్తా జల్లెడ కిటుపైపున మిగిలిపోతున్నాయి.

పని మొరాయిస్తే. అయ్య అలా అనడానికి కారణం లేకపోలేదు అప్పటికి రెండురోజుల క్రితం మున్సబుగారి బావమరిది బంగార్రాజుగారు పట్నం నించి బావగారింటికి వచ్చేరు. ఆ సమయంలో అయ్యకోసం మున్సబుగారింటికెళ్ళి, అక్కడే పని చేస్తున్నాడు తను.

ఏదో మాటొచ్చి: "ఇడి గురించే బెంగ బాబూ. నోరు వాయీ లేనోడు. ఇందంటా కూలి పనుల్లేవు. పట్నంపనిపాలంటే మనసొప్పదు. ఎట్టా బతుకుతాడో" అన్నాడు అయ్య తన

గురించి ఆయనతో చెబుతూ. ఆ మాటల్లో కొడుకు భవిష్యత్తువల్ల ఆవేదనుంది కొడుకు మీద ప్రేమా వుంది పట్నంలో పదికాస్లు పోగేసుకున్న మారాజు బంగార్రాజు బాబు యేదో ఒక మాడ సాయం చేయకపోతారా, మార్గం చూపక పోతారా అనే ఆశ కూడా వుంది. అయ్య మాటలు ఆయన చెవివరకూ వెళ్ళాయో లేదో!



వాలు కుర్చీలో వెనక్కువాలి ఆకాశంలో చుక్కల వంక చూస్తున్నారాయన పౌర్ణమి వెళ్ళిన మూడో రోజది. చంద్రుడు ఒక్కొక్క రోజు ఒక్కొక్క కళను పోగొట్టుకుంటూనే వున్నాడు.

ఆ రోజు తనకింకాస్త గుర్తే. ఆరు బయట వెన్నెల. బంగార్రాజుగారు కట్టుకున్న తెల్లపంచ పాలసముద్రంలా వుంది. పాల సముద్రం అంచు మించిలేచిన నీలాకాశంలా నల్లని మేని రంగు. ఆపైన గుండ్రని బొజ్జ ఆక్కడనే అర్ధచంద్రుడిలా బంగారు కవచంలో బంధింపబడిన ఒంటి పులిగోరు పతకమూ.

తెల్ల మేఘం లాంటి సిగరెట్ పొగని నోట్లోంచి వదిలిపెట్టి వేళ్ళ మధ్యన నలిగిన సిగరెట్ పీకను అవతల పారేసి. చేతుల్ని తల కిందకు సర్దుకొని కాళ్ళు, ముందుకు జాపేరు.

ఆ కాళ్ళకు కాస్త దూరంలో మట్టి నేలమీద ఊతకర్ర చేత పట్టుకుని కూర్చున్న తన అయ్య. అయ్య వెనకే తనూ.

"తెలివి తేటలుండీ బతకాలనుకుంటే బలుసాక్కుదురా బంగారమే తినొచ్చు" అన్నారాయన. అయ్య తలూకొట్టేడు. ఆతర్వాత 'తమరే ఏదన్నా పుణ్యం కట్టుకుంటే' అని నసిగేడు.

"పేరేమిటన్నావ్"

"ముత్యాలండి"

"ఏం పని చేయగలడు"

"మీరేజెప్పితే అదే బాబూ ఒక పనంటూ నేను చెప్పితే నింపాదైనా నిండుగా చేసుకొస్తాడు."

"ఏం వాడు మాటాడ్డేం? మాటల్రావా?"

ఆ మాటలకు అయ్యు తన వంక చూసేడు. ఏం మాట్లాడాలో తెలీలేదు తనకి. పెదాలు కదిలినా నోటంట మాట మాత్రం రాలేదు.

"చేసేట్టయితే పట్నంలో పని జూపిస్తా. కూలి పనే గాని నమ్మకింగా పని నేర్చుకుని చేశావా తాపీ మేస్త్రీ అయిపోవాచ్చు."

"తమరి దయ బాబూ" అయ్యే అన్నాడు.

"దయ సర్లే చేసేది నువ్వా వాడా?"

తను మాట్లాడలేదని ఆయన కోపం.

"ఏట్రా ఏ సంగతీ బాబుగారితో మాట్లాడూ" అయ్యు ముఖంలో ఆనందం; తనేం చెబుతాడోనన్న ఆశ.

"నీ యిష్టమయ్యా"

"మరీ అంత మెతకయితే మెతుక్కూడా దొరకదీ ప్రపంచంలో. నే నింకా నాల్రోజులుంటా నిక్కడ. వాడి కిష్టమై చెబితే నాతో తీసుకెళతాను."

ఇంటి కొస్తున్నపుడు దారిపొడుగునా అయ్యు ఒకటే నీతులు.

"కాయకష్టం చేసుకునే వోళ్ళం మనకో వూరేటి? దేశమేటి? ఎక్కడ పనుంటే అక్కడే మన జీవితాలూను. బాబుగారు రమ్మండమే చాల్చాలు. ఎళ్ళిపో."

గడువింకా రెండు రోజులుందనగా మళ్ళీ మొదలుపెట్టేడు. పుట్టి పెరిగిన పల్లె కన్నతల్లీ కంటికి రెప్పలా చూసుకునే తండ్రీని వదిలిపెట్టి పట్నమెళ్ళాలంటే దిగులనిపించింది. కానీ బతుకో? అయిష్టంగానే ఒప్పుకున్నాడు

బంగార్రాజు గారితోపాటు బస్సెక్కాడు. స్వర్గం లాంటి మహాపట్నంలో కాలు పెట్టడం మరో కొత్త లోకం వెళ్ళినట్టే అన్పించింది.

కొన్నాళ్ళు కొత్త. భయం. బెంగ.

ఆ తర్వాత అలవాటు పడ్డాడు.

వచ్చిన కొద్ది రోజులకే ఒకటీ ఒకటీ సంగతులు తెలిశాయి. బంగార్రాజుగారు కట్టించుకోబోయే మూడంతస్తుల మేడకు తను రాళ్ళెత్తే కూలీ.

ఆయనలోని ఔదార్యానికి నిదర్శనంగా పనివారికోసం పర్ణశాలలలాంటి ఓ పెద్ద పాక. అందులో తనలాగే ఊరూ, యిల్లూ వదిలేసి పనికోసమే వచ్చిన మరో ఆరుగురూ.

వీరందరికీ రెండు పూట్లావండి వండ్డిచేందుకగాను నియమించబడిన వంటవాడూ— వారానికి రెండు రోజులు భోజనం పసందుగా విందులా వుండేది. వంటవాడికి రోజుకూలి ఆరు రూపాయలు- మేస్త్రీ కూలీ రోజుకు పది రూపాయలైతే కూలీలకు ఆరు.

బంగార్రాజుగారు ప్రభుత్వం తరఫున పేదలకు చౌకగా యిళ్ళు కట్టించి యిచ్చే కంట్రాక్టరు. రోజురోజుకీ పెరిగిపోతున్న ఆ వూరి జనాభాకి. అక్కడి మురికి పేటల్లో నివసించే జనానికీ తలదాచుకునేందుకో గూడు యేర్పరచే ప్రయత్నాన్ని పట్టణ అభివృద్ధి సంస్థ చేపట్టింది. అందులో భాగమే పేదలకు యిళ్ళు. లంచాలు మేపి ఆ కాంట్రాక్టు కొట్టేసారుట బంగార్రాజు గారు.

ఈ సంగతులన్నీ వీర్నాయుడు వివరంగా రాత్రిళ్ళు నిద్రపట్టని సమయంలో చెప్పేవాడు. వీర్నాయుడుకూడ మూడేళ్ళ క్రితం బంగార్రాజు గారి దగ్గర కూలీగా చేరినవాడే. తరువాత మేస్త్రీ అయ్యేడు. అయినా అతగాడికి సంతృప్తి లేదు.

"పేదలకు కట్టించియిచ్చే యిళ్ళలోనే సగానికి సగం లాభం గుంజుతాడు బంగార్రాజు.



గొర్రెలు

"ఇంతకు మునుపు నువు ఏం చేసే వాడివోయ్?" అడిగాడు గోపాల్ గైడ్ని.

"గొర్రెలను కాసే వాడినండి" చెప్పాడు గైడ్.

ఎస్. దామోదర్ (కొత్తపేట)


ఇక ప్రభుత్వ బిల్డింగులైతే సరేసరి? అక్కడ గోడల్లో సిమ్మెంటు రెండు పాళ్ళు. బూడిద మూడు పాళ్ళు. ఇసుక పది పాళ్ళు వుంటాయి అటువంటప్పుడు.... అంత లాభం పొందేటప్పుడు మన రేటు పెంచకపోవడం అన్యాయం" అంటూ వివరించేదో రోజు.

"మరి చాలామంది కూలీలని మనలాగే తిండిపెట్టి పోషిస్తున్నాడుగా. కూలిచ్చికూడ!" అమాయకంగానే ప్రశ్నించాడుతను.

ఆ ప్రశ్నకు వీర్నాయుడు పాకెగిరేట్టు నవ్వేడు.

"ఓరి పిచ్చి సన్నాసీ అందులోనేవుంది లిటిగేసను.

ఇంత కూడు పడేస్తే యీ కూలినాకొడుకు లెక్కడికీ పోరూ మొయ్యాగా పన్జేయించుకోవచ్చనే రాజీపన్జేసేడు. మన్ని వూరుకాని వూర్నించి లాక్కొచ్చాడు. కూల్డబ్బులకి కక్కుర్తిపడి మనం యీ బంగార్రాజుగారి పంజరంలోంచి బయట పెళ్ళిపోతున్నాం. అవునా? బయట తాపీ మేస్త్రికి పద్దెనిమిది రూపాయలూ కూలీకి ఎనిమిది రూపాయలూ యిస్తారు. కానీ యీయన డలా మనకి రాదు. ఎందుకంటావ్? సదుపాయాలు చేసేడు కాబట్టి- ఉండటానికి పాక యిచ్చేడు-తిండానికి కూడిచ్చేడు-కూలిచ్చేడు. అంచేత మనం రాత్రిం బగళ్ళు ఆయిన మనుషులం-సమయమొస్తే రాత్రీపగలూ పన్జేయాల్సిందే! కానీ బయట రోజువారీ కూలీకిచేసే మేస్త్రీలకీ, కూలీలకి అలాగ్గాదే. టయమంటే టయమే. తొమ్మిది కొస్తారు-అయిదుకి పెళ్ళిపోతారు అదే కోవకి





**చూసి ...**

బస్సులో పల్లెటూరి ఆసామి కాలు తొక్కాడు పాపారావు.

"చూడకుండా తొక్కాను. క్షమించండి" అన్నాడు.

"చూసి కూడా తొక్కుతావేమిటి?" కోపంగా అన్నాడా పల్లెటూరి ఆసామి

—ఎల్. ఉపేంద్ర (తెనాలి)

చెందినవాళ్ళమైనా మనకా స్వేచ్ఛ లేదు. ఏటంటావ్?" అంటూ తమ బతుకుల్లోని లోతుపాతుల్ని వివరించేశాడు వీర్నాయుడు.

ఆలోచిస్తే అతని మాటల్లో ఎంతో నిజముందనిపించింది తనకు. ఏదేమైనా తనకు బతుకుతెరువును కల్పించిన దేవుడు బంగార్రాజుగారు అనుకుని తృప్తిపడ్డాడు ఆ తృప్తిలో తనకు బంగార్రాజుగారిపట్ల గౌరవమే పెరిగింది గానీ యిసుమంత ద్వేషమైనా మొలకెత్తలేదు.

పనిలో చేరిన ఆర్నెల్లకు తల్లిపోయింది మామకూతుర్ని మనువాడిన కొద్దిరోజుల్లోనే అయ్యకూడ పరలోక మెళ్ళిపోయాడు. అయ్యపోయిన ఆర్నెల్లకి తనూ అయ్య అయ్యేడు. కానీ మేస్త్రీయే అవలేకపోయేడు.

తనొచ్చిన యీ రెండేళ్ళలోనూ కూలీరేటు రూపాయీ, మేస్త్రి రేటు రెండూ పెరిగింది. కానీ యింటి ఖర్చుచూస్తే యీ పెరగడం పెరగడమే కాదనిపిస్తుంది. కనీసావసరాలైన బియ్యపు గింజలు, నూనె, పప్పుదినుసుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. మాంసం, చేపల ధర ఎలాగూ అందుబాటులో లేవనుకుంటే కూరగాయల రేట్లూ అల్లంతదూరానే వున్నాయి.

తను మాంసాహారం తినేప్పుడల్లా భార్య, కొడుకు గుర్తొస్తారు. మేస్త్రీ అయితే వాళ్ళనీ బాగా చూసుకోగలడు. ఆ ఆశతోనే ఆ విద్య కూడ నేర్చుకున్నాడు. ఇప్పుడతను అన్ని పనులూ చేస్తున్నాడు రాళ్ళు కొట్టడం నుండి రాడ్ బెండింగ్ వరకూ.

ఆశపడి అడుగుచూసినప్పుడల్లా 'చూద్దాం లేరా' అంటారు రాజుగారు ఆ తర్వాత ఆ ప్రసక్తే వుండదు.

ఐరన్ రాడ్ బెంచ్ చేస్తున్న ముత్యాలి ఆలోచనలు బంగార్రాజుగారు రావడంతో ఒక్క క్షణం ఆగిపోయాయి.

చూస్తుండగా యీ ఏడాది లోనూ ఎంతగా ఎదిగిపోయారు రాజుగారు! కొత్త మోటారు బండి కొన్నారు. సొంతానికో స్థలంకొని అందులో యిల్లు కట్టే పని మొదలుపెట్టారు. ఒకటా రెండా? మూడంతస్తులు! ముగ్గురు కొడుకులకీ మూడు అంతస్తులట!

రాజుగారి పిల్లలెంత అదృష్టవంతులు! తాతలు తండ్రులు ఆర్జించిందే ఆస్తి మరి!

"నీకేమైందిరా యివాళ? నే చెప్పిన కొలతలేంటి నువ్వుచేస్తున్న దేమిటి? ఇది నా సొంతిల్లురా-కాంట్రాక్టు బిల్డింగు కాదు. ఒళ్లు దగ్గరుంచుకుని పని చేస్తూండు. మనసు యింటిమీది పోతే బతుకు రోడ్డు మీదికి పోగల్దు జాగ్రత్త!

రాజుగారి మాటలకు ముత్యాలి గుండెల్లో అగ్ని సెగలు లేచాయి. వాటిని అదుపులోకి తెచ్చుకుని చేస్తున్న పనిలో దృష్టి నిలిపాడు. పొరపాటున నాలుగు గజాలను పొడవు తక్కువచేసి వుంచేడు. అంత మాత్రానికే తన బతుకును కించపరచి బెదిరించడం ముత్యాలికి నచ్చలేదు.

ఎందరి కొంపలో కూలేట్లుకట్టి ఆ డబ్బుతోనే తన కొంపను పటిష్టం చేసుకోవాలని తాపత్రయం. మరి తిండికోసం భార్యాబిడ్డల్ని సయితం నెలలతరబడి వదిలిపెట్టి రోజుకు పన్నెండు గంటలు పనిచేసే కూలీకూడ ఒక మనిషేననీ వాడికీ వాడింటిపైపు మనసు మరలడం సహజమేననీ ఎందుకనుకోరు?

మొట్ట మొదటిసారిగా ముత్యాలికి కోప మొచ్చింది. బంగార్రాజుమీద మాత్రం కాదు. డబ్బుమీద— ఈ డబ్బు మనిషిలోని మానవత్వాన్ని చంపేస్తోంది. అంతరాల్ని అంతస్తుల్నీ పెంచుతోంది— అనుకున్నాడు

ఈ రాళ్ళమీద, యిటుకలమీద, సిమ్మెంటూ యిసుకమీద బంగార్రాజు చూపే మమకారంలో వందో వంతుకూడ తనవంటివాడు భార్యాబిడ్డల మీద చూపకూడదు. మరి ఎవరికోసం తను రోజుకి పన్నెండు గంటలు పని చెయ్యాలి? నేటికి విలువివ్వాలి?

మొన్నటికి మొన్న.... పంచాయితీ ఎలక్షన్లని తన వూరినుండి మనుషులొచ్చి పిలిస్తే పంపేడుకాదు. భార్యకు అనారోగ్యమని కబురొచ్చినా పోనిచ్చేడు కాదు. ఇపుడా పసివాడికి సుస్తీ అన్నా వేళాకోళమైపోయింది తన బతుకు.

రాజుగారి మూడంతస్తులూ మూడు తరాలను చూస్తుంది. మరి తన విషయంలో తర్వాతతరం ఏం తినాలి? రాళ్ళనీ, యిసుకనీ కూడ వుంచేట్టు లేరీ కంట్రాక్టర్లు.

ముత్యాలి పళ్ళు పటపట లాడేయి. లేచి, పంచిన యినపగజాన్ని తీసుకుని మూడో అంతస్తుకు బయల్దేరాడు.

ఆకాశంమీద నల్ల మబ్బులతో పాటు లేత రంగు పల్చటి తెల్లమేఘాలుకూడ దూది పింజెల్లా తేలుతున్నాయి.

ఆదెమ్మ ఎంత అందమైందీ? ఎగిరే పిట్టలా, కదిలే మేఘంలా, గెంతే లేడిలా చిన్నతనంలో ఎంత బాగుండేది? డబ్బు విలువ



తెలియని అమాయకపు రోజులు.

ఆదెమ్మకు తను తాళికట్టిన మొగుడు. కానీ రాజుగారు తనకు తాళికట్టని మొగుడు చారిక బతుకు బానిస బతుకన్నాడు అయ్య. కానీ యీ బతుకు మరింత దుర్భరంగా వుంది.

తను రాజుగారి కుపయోగపడినంతగా తన కుటుంబానికి ఉపయోగపడలేకపోతున్నాడు. రేపు తనకు తనే పనికిరాకుండా పోతాడు.

ఎక్కడుందీ లోపం? విముక్తికోసం ఏం చేయాలి తను?

ముత్యాలి మెరడు చకాచకా పనిచేసింది.

ఆశ-అదే మనిషిని బానిసగా చేస్తుంది.

ఆకలి మరీ నీచత్వంలోకి దిగజారుస్తుందా?

ఎప్పటికైనా తను మేస్త్రీ అవుతాడన్న ఆశ డబ్బు గడించొచ్చన్న ఆశ భార్యతో, పిల్లలతో సుఖంగా వుండొచ్చన్న ఆశ.

చిన్నప్పుడు తాతమ్మ కథలు చెప్పేది. మహారాజు యుద్ధాలు చేసి రాజ్యాలు జయించి, రాణిగార్ని రక్షించుకొని కొడుకుకి పట్టం గట్టి చివరకు సుఖంగా గడిపారని. అప్పుడు తెలిసేది కాదు ఆ సుఖంగా గడిపిన కాలమెంతో! జీవితమంతా కష్టాలతో గడిస్తే యిక సుఖపడే దెప్పుడు?

ఆకాశం వంక చూశాడు.

స్వేచ్ఛగా ఎగురుతోందొక పక్షి.

మాటరాని పక్షి కుంది స్వేచ్ఛ.



**తెలివి**

లలిత, బాలు గాఢంగా ప్రేమించుకున్నారు. బాలుకు ఓ రోజు ఆమెను పెళ్ళి చేసుకున్నట్టు కలొచ్చింది. ఆ విషయం మర్నాడు లలితకు చెప్పాడు.

"నువు మెలకువగా వున్నప్పటి కన్నా కలల్లోనే తెలివిగా వుంటావు" అంది లలిత.

—కె. కృష్ణంనాయుడు (శివరాం)

డబ్బు విలువ తెలియని మబ్బు కుంది స్వేచ్ఛ. కానీ ప్రాణికోటిలో ఉన్నతుడైన మనిషికి లేదు. డబ్బుకోసం మరో మనిషి కితడు బానిస.

'ఛ ఇలా బతికే కంటే ఎలా బ్రతికినా మంచిదే' అన్పించింది.

ఆకాశంమీంచి దృష్టిని భూమ్మీదకు మరల్చాడు. సరిగ్గా తన కాళ్ళకిందే మూడంతస్తుల దిగువన మదమెక్కిన బంగ్రారాజు.

ముత్యాలిగుండెలో మంటలు రాజుకున్నాయి.

చేతిలోని యినుప గజాన్ని మేస్త్రీ కందించి వెనక్కు తిరిగేడు.

సరిగ్గా అదే సమయంలో... కాలి కింద పరంజామీది బల్ల కదిలింది. బలమైన రాటకూ, బల్లకూ మధ్య నలిగిపోతూ.... తాడు!

బల్ల సందులోంచి క్రిందికి చూసేడు.

అది చూపు కాదు. తూపు!

నులక మంచం మీద ఆదెమ్మ. మట్టిదిబ్బంమీద పొర్లాడుతూ ఆదెమ్మకు పుట్టిన కొడుకూ- పాత సిన్మారీలులా కళ్ళముందు మెదిలింది.

దూరంగా జరిగి తాడును కసిగా లాగేడు.

అంతే! ఆ తర్వాతి పరిణామాన్ని వూహించనట్టే ఆకాశం వంక చూసాడు.

ఎంతో ఎత్తులో ఓ చిన్న మేఘం మరో చిన్న పక్షీ.... స్వేచ్ఛగా.... *


బైద్యనాథ్ వారి సమర్పణ

బైద్యనాథ్

మాదీఫల రసాయనము



సదుపాయకరమైన 60 మి. లీ. మరియు 200 మి. లీ. ప్యాకింగులలో అన్ని మందుల దుకాణములలో లభించును.

శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ లిమిటెడ్ ప్రపంచమునందలి అతి పెద్ద ఆయుర్వేద ఔషధ నిర్మాణ సంస్థ నేడు ప్రజాసేవలో "బైద్యనాథ్ మాదీఫల రసాయనము"ను ప్రవేశ పెట్టుచున్నారు. అజీర్ణము, అగ్నిమాంద్యముల యందు మరియు పైత్యవికారము, వాంతులయందు అత్యుత్తమముగా పనిచేసి జీర్ణశక్తిని పెంపొందించుటలో మేటి అయిన రుచికరమైన ఔషధము.

విక్రయకేంద్రము 21-7-802, హైకోర్టుఎదురుగా హైదరాబాద్-2

ఫోన్ నెం: 47068

శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ లిమిటెడ్

బైద్యనాథ్ ప్రాచీన ఆయుర్వేద గ్రంథములననుసరించి 700 రకముల ఆయుర్వేద ఔషధములు కలకత్తా, పాట్నా, ఝాన్సీ, అలహాబాద్ మరియు నాగపూరులలోని 5 కర్మాగార ములలో అత్యంత అధునాతన పద్ధతిలో తయారుచేయబడు చున్నవి.

బైద్యనాథ్ ఔషధాలు 800 విక్రయశాలలు మరియు 60,000 ఏజన్సీలు మరియు ఔషధ విక్రేతలద్వారా భారతదేశమంతటా లభించుచున్నవి.

INTERMARK/MPR 18T